చదువు సాగేదెట్లా..!

- విద్యా సంవత్సరం ప్రారంభమైనా పూర్తి కాని పనులు
- విద్యార్థులు కూర్చోడానికి స్థలం లేని పరిస్థితి


ముప్కాల్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనులు


పాఠశాల ఆవరణలో ఉన్న బండలు

బాల్కొండ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీల ద్వారా పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో పనులను విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని సూచించింది. కానీ క్షేత్రస్థాయిలో విరుద్ధంగా సాగుతున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై వారం రోజులు అవుతోంది. కొన్ని పాఠశాలల్లో ఇప్పుడిప్పుడు పనులను ప్రారంభించారు. చేపడుతున్న పనులతో తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చోడానికి స్థలం లేని పరిస్థితి నెలకొంది. ముప్కాల్ మండల కేంద్రంలో హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగది గదుల అడుగు ఫ్లోరింగ్ బండలు తీసేశారు. దీంతో విద్యార్థులు చెట్ల కింద కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇలాంటి సమయంలో పనులు చేపట్టడంపై తల్లితండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ముప్కాల్ మండల పరిధిలో 9 పాఠశాలల్లో పనులు చేపడుతున్నారు. ఏ ఒక్క పాఠశాలలో కూడా పనులు పూర్తి కాలేదు. బాల్కొండ మండలంలో 16, ముప్కాల్ మండలంలో 11, మెండోరా మండలంలో 15 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికయ్యాయి. అందులో బాల్కొండలో 12, ముప్కాల్‌లో 9, మెండోరాలో 12 పాఠశాలల్లో మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. బాల్కొండ మండల కేంద్రంలో ఆరు పాఠశాలల్లో మాత్రమే ఇప్పటి వరకు పనులు పూర్తయ్యాయి. మిగతా పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. పనులు చేపట్టాలని ముందే 10 శాతం నిధులను విడుదల చేశారు. కానీ పనుల్లో వేగం మాత్రం పూర్తి కావడం లేదు. చేపడుతున్న పనులతో విద్యార్థులకు విద్యా బోధన ఎలా చేపట్టాలో తెలియన ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధాన పాఠశాలల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు, మూత్రశాలలు, మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లాంటి పనులు అధికంగా ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు సంబంధం లేకుండా కొన్ని పాఠశాలలకు ఎక్కువ నిధులు, మరికొన్ని పాఠశాలలకు తక్కువ నిధులు మంజూరయ్యాయి. పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేస్తే ఇబ్బందులు ఉండేవి కాదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చర్యలు తీసుకుంటాం

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించాం. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి కావాలి. కానీ కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు. వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

– రాజేశ్వర్, ఎంఈవో, బాల్కొండ

క్లుప్తంగా

మాజీ సర్పంచ్‌కు నివాళి



మాక్లూర్: గుండెపోటుతో మృతి చెందిన ఒడ్యాట్‌పల్లి మాజీ సర్పంచ్ రామడోల్ల రాజేశ్వర్ అంత్యక్రియలు గురువారం జరిగాయి. అంత్యక్రియలకు జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీడీవో జె క్రాంతి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవేణు, మాక్లూర్ విండో చైర్మన్ బూరోల్ల అశోక్ పలువురు హాజరై నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు బీమలింగం మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని, మెండోరా మండలం వెల్కటూర్ తండాలో మహిపాల్ తండ్రి మరణించడంతో ఆయన కుటుంబాన్ని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానూభూతి తెలిపారు. ఆయన వెంట ముప్కాల్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, నాయకులు సంగునాయక్, ముస్కు ముత్తెన్న, విజయ్, రమేశ్, తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లు సీజ్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కొత్తబస్టాండ్ ప్రాంతంలో పండ్ల దుకాణాల్లో వాడుతున్న ప్లాస్టిక్ కవర్లను సానిటరీ ఎస్సై మహేశ్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి సీజ్ చేసి జరిమానా విధించారు. ప్రజలకు ప్లాస్టిక్ వల్లే నష్టం గురించి వివరించారు. తనిఖీల్లో సిబ్బంది శంకర్, అక్షయ్, రవి, ప్రశాంత్, నరేశ్, సంతోష్ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు అందజేత

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కేజీబీవీ విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను గురువారం అందజేశారు. ఆర్మూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ మున్ను విద్యార్థినులకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, కౌన్సిలర్ ఇట్టెడి నర్సారెడ్డి, బబ్లూ, పాఠశాల ఇన్‌చార్జి కె నవనీత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మాజీ సీఎంను కలిసిన నాయకులు



రెంజల్: మండల సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం మాజీ సీఎం చంద్రశేఖర్‌రావును ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కాశం సాయిలు, సీనియర్ నాయకుడు తిరుపతి రాములు, నాయకులు ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



పెర్కిట్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశిధర్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న నారాయణ పాఠశాలను ఏబీవీపీ నాయకులు పరిశీలించారు. అనంతరం ఎంఈవో కార్యాలయ సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో కార్యాలయ సిబ్బంది పాఠ్య పుస్తకాలు భద్రపరిచిన గదిని సీజ్ చేశారు. నాయకులు దామ సునీల్, దుర్గదాస్, మారుతి, రాజు, రామకృష్ణ, రాజేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన

రెంజల్: వర్షాకాలంలో వేసుకోవాల్సిన పంటలను విత్తనశుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని బోర్గాం, కందకుర్తి గ్రామాల్లో సోయాబిన్ విత్తుకునే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకుంటే కలిగే ప్రయోజనాలు, సూచనలను రైతులకు వివరించారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ


మామిడిపల్లిలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో


బోధన్‌లో విద్యార్థులకు మాత్ర అందిస్తున్న ఆర్డీవో

సాక్షి, నెట్‌వర్క్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో అల్బెండజోల్ మాత్రలను వైద్యశాఖ అధికారులు, సిబ్బంది 19 ఏళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి గురువారం పంపిణీ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలపై డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రమేశ్ అవగాహన కల్పించారు. కోటగిరి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ వల్లెపల్లి సునీత శ్రీనివాస్‌రావు, రుద్రూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో సురేశ్ బాబు ప్రారంభించారు. కమ్మర్‌పల్లిలో మండలం చౌట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుప్రియ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. రెంజల్ మండలంలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమన్ని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో గణేశ్‌రావు ప్రారంభించారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్బెంజోల్ మాత్రలను ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ అందించారు. మెండోరా మండలం పోచంపాడ్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాకేశ్, బోధన్ పట్టణ కేంద్రంలోని తట్టికోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సవిత, నందిపేట మండల కేంద్రంలో పాఠశాలలోని విద్యార్థులకు ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, మాక్లూర్ మండలంలోని కల్లెడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యుడు ప్రకాశ్, డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సంతోష్ నులిపురుగు నివారణ మాత్రలు వేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

నందిపేట్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లను సోమవారం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ గురువారం పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు టీసీ, బోనాఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఫొటోలతో సోమవారం ఉదయం 10 గంటలకు పాఠశాలలో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అక్షరాభ్యాసం

రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తోండలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ ఆదినానారాయణ విద్యార్థులకు పలకలు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ఆదినారాయణ ఎంతో సహకారాన్ని అందిస్తున్నారని కొనియాడారు. హెచ్‌ఎంలు అలివేలు, మల్లారెడ్డి, శానం సాయిలు, గంగారాజు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అభినందన సభకు బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: హైదరాబాద్‌లో గురువారం నిర్వహించిన చలో హైదరాబాద్ ఫర్ సెల్యూట్ తెలంగాణ అభినందన సభకు పట్టణంలోని బీజేపీ నాయకులు గురువారం తరలివెళ్లారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీలుగా గెలిచిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్‌లకు అభినందన సభ, సన్మాన కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.

సభకు తరలిన వారిలో నాయకులు కంచెట్టి గంగాధర్, కలిగోట గంగాధర్, ఉదయ్, మందుల బాలు, ముత్తెన్న, రాజేశ్వర్, కలిగోట ప్రశాంత్, ఉదయ్ గౌడ్, బాశెట్టి రాజకుమార్, నరేశ్ గౌడ్, నాయకులు ఉన్నారు.

ముప్కాల్ ఇన్‌చార్జి కార్యదర్శిగా శ్రీనివాస్

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్ర జీపీ ఇన్‌చార్జి కార్యదర్శిగా రెంజర్ల జీపీ కార్యదర్శి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఎంపీడీవో ముజాఫిర్ ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. ముప్కాల్ జీపీ కార్యదర్శి విజయ్‌కుమార్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు వారం రోజుల క్రితం సస్పెండ్‌కు గురయ్యారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి కార్యదర్శిని నియమించారు. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.

సకాలంలో పూర్తి చేయాలి

నందిపేట్: మిషన్ భగీరథ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి కిరణ్ కుమార్ ఆదేశించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వేను గురువారం పరిశీలించారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో ఇప్పటివరకు 50 శాతం సర్వే పూర్తయిందన్నారు. పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న అమ్మవారి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బీమారి స్వామి రూ. 10,116 నగదు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో విజయ్, గంగాధర్, కట్ట మహేశ్, నితిన్, చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: మండలంలోని చేపూర్ శివారులో ఉన్న దత్తసాయి ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నగదు రహిత వైద్యం అందించాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించాలని రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ఏడాది ప్రభుత్వం విడుదల చేసిన 186 జీవో ప్రకారం రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల వైద్యానికి సంబంధించిన రాష్ట్రస్థాయి ట్రస్టును వెంటనే ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేశారు. వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు కామారెడ్డిలో శుక్రవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సి.చంద్రశేఖర్, పెంటయ్య, విశ్వనాథన్, శ్రీనివాస్ రెడ్డి, సీతారామయ్య, రామ్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, రాజేశ్వర్ రెడ్డి, గంగారాం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సభను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న దేవరాం

ఆర్మూర్: ప్రజాపంథా పార్టీ నిర్మాణానికి మొదట అడుగులు వేసిన డీవీ కృష్ణ రెండో సంస్మరణ సభను విజయంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న కోరారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్‌నారాయణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే వర్ధంతి సభలో భాగంగా స్మారక స్థూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో బి కిషన్, ఆకుల గంగారాం, అమినాపూర్ రమేశ్, నరేందర్, తలారి గంగాధర్, అనిల్ కుమార్, పద్మ, లక్ష్మి, సునీత, మమత, బట్టు రవి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మాక్లూర్: మండలంలోని మానిక్‌బండార్‌లో ఈ నెల 23న భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సమావేశాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ గురువారం ఆవిష్కరించారు. సమావేశాన్ని అన్ని రంగాల కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భీమ్‌సింగ్, ప్రశాంత్, అనిల్, మారుతి పాల్గొన్నారు.

పనుల పరిశీలన


మారుతినగర్‌లో పనులను పరిశీలిస్తున్న అధికారులు

కమ్మర్‌పల్లి/ రెంజల్: కమ్మర్‌పల్లి మండలంలోని కమ్మర్‌పల్లి, నాగపూర్, హాసకొత్తూర్, మారుతినగర్ పాఠశాలలను జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాసరావు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి గురువారం సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ వివరాలను హెచ్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం మాసం శ్రీనివాస్‌గౌడ్, డీఎల్‌ఎస్ చారి, సున్నం శ్రీనివాస్, ఉపాధ్యాయులు స్వరూపరాణి, స్వప్న, చంద్రశేఖర్ తదితరులు పున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను వేగవంతం చేయాలని రెంజల్ ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. 50 శాతం పనులు పూర్తికాకపోవడంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని ఎంఈవో గణేశ్‌రావుకు సూచించారు. హెచ్‌ఎం శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెర్కిట్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు గురువారం ఎంఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన సంఘం ఆర్మూర్ మండల కార్యదర్శి జక్కం సుజాత మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లెపు వెంకటేశ్, సత్తెమ్మ, అనసూయ, భవిత, షాహీన్ సుల్తానా, లక్ష్మి, నర్సుబాయి, దయమని, అశోక్, భూలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయాలి



రుద్రూర్: మండలంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ కుళాయిల సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలని బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి సాయిబాబా ఆదేశించారు. రుద్రూర్ జీపీ కార్యాలయంలో గురువారం మండలంలోని జీపీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. జీపీల వారిగా సర్వే వివరాలు తెలుసుకున్నారు. మండల పంచాయతీ అధికారి సాయిలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని ఆందోళన



రుద్రూర్: బకాయి వేతనాలు ఇవ్వాలని జీపీ కార్మికులు కోటగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం బైఠాయించి ఆందోళన చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కోటగిరిలో ధర్నా చేపట్టారు. ఎంపీడీవో మిషన్ భగీరథ సర్వేలో ఉన్నందున ఆయన వచ్చేంతవరకు చాంబర్ వద్ద కార్మికులు బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో మనోహర్ రెడ్డి కార్యాలయానికి వచ్చి కార్మికుల సమస్యను తెలుసుకున్నారు. రెండు నెలల బకాయి వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, పోశెట్టి మక్కవ్వ, లక్ష్మణ్, ఈశ్వర్, సాయవ్వ, బ్రహ్మం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్‌లో తక్షణ ప్రవేశాల కోసం విద్యార్థినుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ధనవేణి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కేజీబీవీలో స్కావెంజర్ కోసం..

కోటగిరి: మండల కేంద్రంలోని కేజీబీవీలో స్కావెంజర్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి సవిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడో తరగతి విద్యార్హత ఉండి 18–45 ఏళ్లలోపు ఉన్న స్థానిక మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 25 నుంచి నెలాఖారులోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఆలూర్ హెచ్‌ఎంకు సన్మానం



పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరేందర్‌ను రిటైర్డు ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. ఆలూర్ పదోతరగతి విద్యార్థులు పది జీపీఏ సాధించి రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చారు. పాఠశాలకు గుర్తింపు తీసుకురావడానికి కృషి చేసిన హెచ్‌ఎంను రిటైర్డు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, అశ్ఫాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం ఏర్పడితే..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ డివిజన్ పరిధిలో విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సంబంధింత సెక్షన్ కార్యాలయలకు చెందిన ఫోన్ నంబర్లకు ఫోన్ చేయాలని ట్రాన్స్‌కో డీఈ హరిచంద్‌నాయక్ గురువారం తెలిపారు. వినియోగదారులు కింద తెలిపిన ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయాల్లో ఎలాంటి సమస్య ఉన్నా ఈ నంబర్లను సంప్రదించాలన్నారు.

సీహెచ్‌హరిచంద్	డీఈఈ. ఆర్మూర్ డివిజన్	9440811585
జె శ్రీధర్	ఏడీఈ. ఆర్మూర్ సబ్ డివిజన్	9440811604
ఎన్ రాజేశ్వర్	ఏడీఈ. పెర్కిట్ సబ్ డివిజన్	8331034982
బి వినోద్	ఏడీఈ. భీంగల్ సబ్ డివిజన్	9440811605
బి వినోద్	ఏడీఈ. మోర్తాడ్ సబ్ డివిజన్	9440811606
ఆర్ మనీష	ఏఈ. ఆర్మూర్‌టౌన్-1	9440811629
జె అశ్రితరెడ్డి	ఏఈ. ఆర్మూర్‌టౌన్-2	7382055537
కె శ్రావణ్‌కుమార్	ఏఈ. దేగాం	9440811631
జె భాస్కర్‌ప్రసాద్	ఏఏఈ. పెర్కిట్	9440811630
కె శ్రీనివాస్	ఏఏఈ. బాల్కొండ	9440811632
టి రవి	ఏఈ. ముప్కాల్	9440811633
ఎండీ అంజాద్‌నషా	ఏఈ. మెండోరా	7901678184
ఎస్ రూప్‌సాయి	ఇన్‌చార్జి ఏఈ. భీంగల్‌టౌన్	9440811635
కె గవాస్కర్	ఏఈ. భీంగల్ రూరల్	9440814877
కె సిద్ధిరాములు	ఇన్‌చార్జి ఏఏఈ. వేల్పూర్	9440811636
బి సత్యప్రసాద్	ఏఏఈ. మోర్తాడ్	9440811638
ఆర్ సురేశ్	ఏఈ. ఏర్గట్ల	9440811639
ఎల్ బాల్‌రాజ్	ఏఏఈ. కమ్మర్‌పల్లి	9440811640
బి శ్రీకృష్ణకాంత్	ఏఈ. బషీరబాద్	8331017735

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – హరోంహర (తెలుగు) – 12.00, 6.30; మనమే(తెలుగు)–3.15, 9.45
- స్క్రీన్-2 – మహారాజ (తెలుగు) – 12.45, 3.50, 6.55, 10.00
- స్క్రీన్-3 – ఓమైగాడ్ (తెలుగు) – 1.20, 6.45; నింద(తెలుగు)– 4.05, 9.30
- స్క్రీన్-4 – ఏ(తెలుగు) – 11.55, 3.10, ప్రభుత్వ జూనియర్ కళాశాల (తెలుగు) – 6.25, మరణం(తెలుగు)– 9.15

26న డీవీకే స్మారక స్తూపం ఆవిష్కరణ

బోధన్: భారత విప్లవోద్యమ అగ్రనేత, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి దివంగత డి వెంకటకృష్ణ స్మారక స్తూపావిష్కరణ, రెండో వర్ధంతి సభను ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు డివిజన్ సహాయ కార్యదర్శి బి మల్లేశ్ తెలిపారు. సాలూర మండల కేంద్రంలో స్తూపావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నాయకులతో కలిసి గురువారం పంపిణీ చేశారు. నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, ఇర్షత్, పోశెట్టి, శంకర్, గంగాధర్, నాగేశ్, లస్మన్న, పరమేశ్వర్, మోహన్ పాల్గొన్నారు.

నికాల్‌పూర్‌కు ఆర్టీసీ బస్సు నడపాలని వినతి

డొంకేశ్వర్: మండలంలోని నికాల్‌పూర్‌కు ఆర్టీసీ బస్సును పునఃరుద్ధరించాలని కోరుతూ గ్రామస్తులు ఆర్టీసీ అధికారులను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో గ్రామానికి బస్సు నడిచేదని, కరోనా తర్వాత సర్వీసును నిలిపివేశారని తెలిపారు. దీంతో గ్రామస్తులు వేరే గ్రామాలకు, జిల్లా కేంద్రానికి వెళ్లడానికి గ్రామస్తులు ఆటోలో ప్రయాణించాల్సి వస్తోందన్నారు. బస్సు నడిపితే చుట్టు పక్కల గ్రామాల ప్రజల కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిసెరం భూమేశ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సుమన్, రాజారెడ్డి, గణేశ్ గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం


పెర్కిట్‌లో యోగా చేస్తున్న క్షత్రియ సమాజ్ మహిళలు


అమ్రాద్‌లో విద్యార్థులు

పెర్కిట్/ మాక్లూర్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి క్షత్రియ సమాజ్‌కు చెందిన మహిళల ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యోగసనాలతో పాటు, ప్రాణాయామం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత, ఇందిర, సుజాత, కవిత, వాణి, లక్ష్మి, రేఖ, లత, సుజాత, మేఘ, చంద్రకళ, అంజలి తదితరులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని అమ్రాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సురేశ్, పీఈటీ లక్ష్మి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ నెల 21న నిర్వహించే యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా కార్యక్రమాలు ప్రారంభించినట్లు పీఈటీ లక్ష్మి పేర్కొన్నారు. హెచ్‌ఎం సురేశ్, డ్రాయింగ్ టీచర్ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.